







# ఏనుగు చెప్పే కథ

నా పేరు వేలన్. నేను భారతదేశంలోని అడవుల్లో చాలా సంవత్సరాలుగా నివసిస్తున్నాను. ఇక్కడ జరిగిన అనేక మార్పుల్ని చూసి సంతోషపడ్డాను. మా జాతి ఆరు మిలియన్ సంవత్సరాల పూర్వం నుండి ఇచ్చటి అడవుల్లో ఉంటున్నది. నేను ప్రస్తుతం నీలగిరి జిల్లాలో ఉన్న ముదుమలై శరణాలయంలో ఉంటున్నాను. నాకు ఈ చోటు బాగా నచ్చినందువల్ల నా జీవితమంతా ఇక్కడే గడపాలని నిశ్చయించుకున్నాను.



**మీకు శరణాలయం అంటే ఏమిటో తెలుసా?**

ప్రకృతి సిద్ధమైన వాతావరణంలో ప్రాణుల్ని సంరక్షించే ప్రాంతాన్ని శరణాలయం అని పిలుస్తారు.



నేను నీలగిరిలో పుట్టాను. ఇక్కడ ఉన్న అడవి చాలా విశాలంగా, పెద్ద పెద్ద వృక్షాలతో దట్టంగా ఉంది. ఇక్కడ మోయర్ అనే నది ప్రవహిస్తూ, మా దాహాన్ని తీరుస్తూ ఉంది. మేం ఈ నదిలో ఈదుతూ, సంతోషంగా స్నానం చేస్తాం. నదీ జలాల ప్రభావం వల్ల చక్కని పచ్చిక బయళ్ళు ఉన్నాయి. నేను, నా బంధువులతో ఇక్కడ గుంపుగా నివసిస్తున్నాను.

మా గుంపుకి ఒక మగ ఏనుగు అధ్యక్షుడుగా ఉంటూ మాకు దిశానిర్దేశం చేస్తుంది. మేం ఒకరికొకరు సన్నిహితంగా ఉంటాం. మా గుంపులో ఉన్న గున్న





ఏనుగుని మేం శత్రువుల నుండి జాగ్రత్తగా కాపాడుకుంటాం. ఆ గున్న ఏనుగు చేసే అల్లరి చేష్టల్ని నేను ఆస్వాదిస్తాను. నాకు ఒళ్ళంతా బురద పూసుకుని, నీళ్ళలో ఆడటం అంటే చాలా ఇష్టం. అడవిలో పెరిగే వెదురు, చెఱకు తినడానికి నాకు చాలా ఇష్టం.



వీరిని చూడండి. ఈయన పేరు పళనిస్వామి. అనేక సంవత్సరాలుగా ఈయన తన కుటుంబంతో సహా మాతోపాటు అడవిలోనే ఉంటున్నారు. ప్రస్తుతం ఈయన అటవీశాఖలో పనిచేస్తున్నారు. అడవిలో కార్చిచ్చు ఏర్పడినప్పుడు మమ్మల్ని హెచ్చరించి, నిప్పుని అదుపులోకి తీసుకురావడం ఈయన చేసే పనుల్లో ఒకటి. అడవిలో ఉన్న జంతువుల్ని లెక్కించడం, రోగం బారిన పడ్డ జంతువుల్ని పశువైద్యశాలకు తీసుకుపోవడం మొదలైన పనుల్ని కూడా చేస్తారు.



జంతువుల్ని వేటాడేవారి గురించి అటవీశాఖకు సమాచారాన్ని అందిస్తారు. కొన్ని ప్రత్యేకమైన జంతువులు, పక్షులు ఉండే చోట ఈయనకి బాగా తెలుసు. అందువల్ల విహారయాత్రకు వచ్చేవారికి అటువంటి ప్రదేశాల్ని చూపిస్తాడు. రక్షిత అటవీప్రాంతమైన ఇక్కడికి సందర్శకులు వచ్చినప్పుడు ప్లాస్టిక్ మొదలైన వ్యర్థాల్ని వేయకుండా గమనిస్తారు. ఇప్పుడు నేను భద్రంగా ఉన్నాను. ఇక్కడికి మీరు వస్తే నన్ను చూడవచ్చు.

## ముదుమలై శరణాలయం మరియు జాతీయ ఉద్యానవనం

ముదుమలై అంటే ప్రాచీన అడవులు అని అర్థం. దీనిని 1940వ సంవత్సరానికి పూర్వం నుండి శరణాలయంగా ప్రభుత్వం ప్రకటించింది. ఇక్కడ పులుల్ని సంరక్షిస్తున్నారు. ఇక్కడున్న పక్షుల జీవన విధానం చాలా బాగుంటుంది.





ఊటి నుండి మైసూరుకు వెళ్ళే దారిలో ఈ శరణాలయం ఉంది. ఈ ప్రాంతంలో రాత్రి పూట వేగంగా వచ్చే వాహనాలు కొన్ని సందర్భాల్లో అడ్డంగా వచ్చే మృగాలను ఢీకొట్టి వెళ్ళిపోతుంటాయి. వాహనాల్లో వచ్చే సందర్శకులు ప్లాస్టిక్ సీసాల్ని, ప్లాస్టిక్ సంచుల్ని అక్కడక్కడా పారేస్తుంటారు. వీటి వల్ల అక్కడున్న జంతువులు బాధింపబడుతున్నాయి.

## ఇందిరాగాంధి జంతువుల శరణాలయం మరియు జాతీయ ఉద్యానవనం



కోయంబత్తూరు జిల్లాలోని **ఆనైమలై పర్వత శ్రేణిలో** ఈ శరణాలయం ఉంది. ఇక్కడి కొండలు ఎత్తుగా ఉంటాయి. కొండల చుట్టూ ఉన్న అటవీ ప్రాంతాన్ని **షోలా** అంటారు. ఇక్కడ వెదురు చెట్లు ఎక్కువగా కనిపిస్తాయి.



శరణాలయంలో కనిపించే జంతువులు____________

____________, ____________ .






ఏనుగు | అడవి దున్న | సంబార్ దుప్పి | చిరుతపులి






గుంటనక్క | ఎగిరే ఉడుత | పునుగు పిల్లి

## శరణాలయంలో కనబడే పక్షులు






బార్బడాస్ చిలుక | బాబ్లర్స్ | రెండు తోకల పిచ్చుక | పీఫౌల్ నెమలి

మొదలైనవి ఇక్కడ కనిపిస్తాయి.

## కొడియకర్రై శరణాలయం

ఇది ఇసుకతో కూడిన సముద్రతీర శరణాలయం. నది, సముద్రంలో కలిసే ముఖద్వారంలో నిలిచిన నీళ్ళలో ఈ శరణాలయం ఏర్పరచబడి ఉంది. ఇక్కడ జంతువులు మాత్రమే కాక ఆలివ్ రిడ్లీ (Olive Ridley) అనబడే సముద్రపు తాబేలు, నక్షత్రపు తాబేలు కూడా ఉన్నందువల్ల ఇది చాలా ప్రసిద్ధి చెందినదిగా ఉంది.



ఆలివ్ రిడ్లీ తాబేలు



ఆలివ్ రిడ్లీ గ్రుడ్లు



నక్షత్రపు తాబేలు

ఇతర దేశాల్లో చలికాలం లేదా వేసవికాలంగా ఉన్నప్పుడు వేల సంఖ్యలో పక్షులు ఈ శరణాలయానికి వలస వస్తుంటాయి. ఇందుకోసం ఈ పక్షులు కొన్ని వేల కిలోమీటర్లు ప్రయాణం చేస్తాయి.




ప్లోవర్స్



టర్న్



గల్స్
సముద్రపు కాకి



వేడర్స్

మొదలైన పక్షులు చలికాలంలో ఇక్కడికి వచ్చి పోతుంటాయి.

ఈ పక్షుల్లో నీకు నచ్చినవి ________, ________, ________.

వేల సంఖ్యలో ఫ్లెమింగో అనబడే కొంగలు గుంపులు గుంపులుగా వచ్చి పోతుంటాయి. వలస వచ్చే ఈ పక్షుల్ని మనం నవంబరు నుండి మార్చివరకు ఈ శరణాలయంలో చూడవచ్చు.

## శ్రీవిల్లి పుత్తూరు బూడిద రంగు ఉడుతల శరణాలయం.




**1989**వ సంవత్సరం బూడిద రంగు ఉడుతల్ని సంరక్షించడానికి ఈ శరణాలయాన్ని ఏర్పాటు చేశారు. ఇది సుమారు **480** చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో వ్యాపించి ఉంది. బూడిద రంగు ఉడుతలు సాధారణ ఉడుతల కంటే పెద్దవిగా ఉంటాయి. వీటి అడుగుభాగం మసకబారిన తెలుపు రంగులో ఉంటుంది. తోకమీద తెల్లని వలయాకార చారలు అందంగా కనిపిస్తాయి. చింత, నేరేడు, వేపమాను మొదలగు వాటిపై ఇవి నివసిస్తాయి.

## మన్నార్ సింధు శాఖ - సముద్ర గర్భ జాతీయ ఉద్యానవనం



ఇది సముద్ర గర్భంలో ఉన్న జాతీయ ఉద్యానవనం. ఇది **10,500** చదుర కిలోమీటర్ల వరకు విస్తరించి ఉంది. ఇది తీరంలో ఉండే మన్నార్ సింధుశాఖలో ఒక భాగంగా ఉంది. ఇది **21** చిన్న చిన్న దీవులతో కూడినది. ఈ ఉద్యానవనం సముద్రగర్భ ప్రాణులకు ప్రసిద్ధి.



సముద్రపాచి రకాలు, సముద్రపుగడ్డి, పగడపు శిలలు మరియు మాంగ్రోవ్ మొదలైన సముద్ర జీవులతో చేరి **3600** రకాలైన స్థావరాలు, జంతువులు ఇక్కడ నివసిస్తున్నాయి. సముద్రంలో ఉన్నందువల్ల ఈ ఉద్యానవనాన్ని సందర్శించడానికి ప్రజలకు అనుమతి లేదు.

## గిండి జాతీయ ఉద్యానవనం

ఇది భారతదేశపు ఎనిమిదవ చిన్న జాతీయ ఉద్యానవనం. ఇది చెన్నై నగరం మధ్యలో అమరి ఉంది. మహానగరానికి సరిహద్దులో అమరి ఉండే అరుదైన ఉద్యానవనాలలో ఇది ఒకటి. ఇది ఆంగ్లేయుల కాలంలో గిల్బర్ట్ రోడ్రికిచ్ అనే వ్యక్తికి స్వంతమైన ఆట మైదానంగా ఉండేది. తర్వాత **1958**న ఇది తమిళనాడు అటవీశాఖ ఆధీనంలోకి వచ్చింది. ఇక్కడ పిల్లలు చూసి ఆనందించే విధంగా పక్షులు, చిన్న చిన్న జంతువులు ఉన్నాయి. ఈ ఉద్యానవనం దట్టమైన పొదలతో, వివిధ స్థావర రకాలతో నిండి ఉంది. ఇక్కడ **350**కు పైగా స్థావరాల రకాలు ఉన్నాయి.



డయానోసర్ శిల్పం



నెమలి, మచ్చల జింక, కృష్ణ జింక, ముంగిస మొదలైన వాటిని ఈ ఉద్యానవనంలో మనం చూడవచ్చు.



**100**కి పైగా వివిధ జాతులకు చెందిన పక్షులు ఇక్కడ ఉన్నాయి.

ఇంకా అనేక రకాలైన కప్పలు, సరీసృపాలు (పాకేవి), అల్పప్రాణులు ఇక్కడ కనిపిస్తాయి. ఈ ఉద్యానవనంలో పాముల పెంపక కేంద్రం కూడా ఉంది.


## కూందన్‌కుళం శరణాలయం

తిరునల్వేలి నుండి సుమారు **38** కి.మీ. దూరంలో కూందన్‌కుళం అనే గ్రామంలో పక్షుల శరణాలయం ఏర్పాటు చేయబడి ఉంది. **1994**వ సంవత్సరం ఇది శరణాలయంగా ఏర్పాటు చేయబడింది. ఈ గ్రామ ప్రజలు అక్కడికి వలస వచ్చే పక్షుల్ని, దగ్గర్లో ఉన్న నీటి వనరుల్ని సంరక్షిస్తున్నారు. ఈ పక్షుల క్షేమంకొరకు గ్రామ ప్రజలు దీపావళి సమయంలో టపాసుల్ని కూడ కాల్చడం లేదు. గూళ్ళనుండి కిందపడే పక్షి పిల్లల్ని జాగ్రత్తగా కాపాడుతున్నారు. ఇది వేడందాంగల్ పక్షుల శరణాలయం వంటిది.




**ప్రకృతిని రక్షిద్దాం.**

## తెలుసుకుందాం



### తమిళనాడులో ప్రకటించబడ్డ 5 జాతీయ ఉద్యానవనాలు.





1. ఇందిరాగాంధి జాతీయ ఉద్యానవనం (1989)
2. ముదుమలై జాతీయ ఉద్యానవనం (1990)
3. ముకుర్తి జాతీయ ఉద్యానవనం (1982)
4. మన్నార్ సింధుశాఖ సముద్ర గర్భ జాతీయ ఉద్యానవనం (1980)
5. గిండి జాతీయ ఉద్యానవనం (1976)








### తమిళనాడులో ఉన్న జంతువుల శరణాలయాలు.



1. శ్రీవిల్లి పుత్తూరు బూడిద రంగు ఉడుతల శరణాలయం – విరుదునగర్ జిల్లా
2. ఇందిరాగాంధి జంతువుల శరణాలయం మరియు జాతీయ ఉద్యానవనం – కోయంబత్తూరు జిల్లా
3. కళక్కాడు జంతువుల శరణాలయం, ముండందురై పులుల సంరక్షణ కేంద్రం.
4. కన్యాకుమారి జంతువుల శరణాలయం – పులుల సంరక్షణ కేంద్రం – కన్యాకుమారి జిల్లా
5. ముదుమలై శరణాలయం – జాతీయ ఉద్యానవనం – నీలగిరి జిల్లా.
6. సత్యమంగళం శరణాలయం – ఈరోడ్డు జిల్లా – ఇది 2008వ సంవత్సరం శరణాలయంగా ప్రకటించబడింది.
7. వల్లనాడు జంతువుల శరణాలయం – తమిళనాడులోని తూత్తుకుడి. ఇది అడవి జంతువైన ప్రత్యేక జాతికి చెందిన జింకల నివాస స్థలం. వీటి సంతతిని కాపాడడానికి ఈ శరణాలయం ఏర్పాటు చేయబడింది.





పక్షుల శరణాలయం







జంతు శరణాలయం

## తమిళనాడులో ఉన్న పక్షుల శరణాలయాలు.




1. చిత్రంగుడి పక్షుల శరణాలయం – రామనాథపురం జిల్లా
2. కంజిరన్‌కుళం శరణాలయం – రామనాథపురం జిల్లా



3. కారైవెట్టి శరణాలయం – పెరంబలూరు జిల్లా
4. కారైక్కిల్లి శరణాలయం – కాంచీపురం జిల్లా
5. కూందన్‌కుళం శరణాలయం – తిరునల్వేలి జిల్లా
6. మేల్‌చెల్వనూర్, కేళ్‌చెల్వనూర్ శరణాలయం – రామనాథపురం జిల్లా



7. పాయింట్ కాళిమర్ శరణాలయం – తంజావూరు జిల్లా
8. పులికాట్ చెఱువు శరణాలయం – తిరువళ్ళూర్ జిల్లా
9. ఉదయమార్తాండపురం శరణాలయం – తిరువారూర్ జిల్లా



10. వడువూర్ శరణాలయం – నాగపట్టినం జిల్లా
11. వేడందాంగల్ శరణాలయం – కాంచీపురం జిల్లా
12. వెల్లోడు శరణాలయం – ఈరోడ్డు జిల్లా




13. వెట్టాంగుడి శరణాలయం – శివగంగై జిల్లా
14. విరాళిమలై నెమళ్ళ శరణాలయం – పుదుక్కోట్టై జిల్లా
15. కళ్ల పెరంబలూరు పక్షుల శరణాలయం – తంజావూరు జిల్లా




తమిళనాడులో జంతువులు మరియు అనేక ప్రాణుల్ని సంరక్షించే మూడు ముఖ్యమైన స్థలాలు. మన్నార్ సింధుశాఖ, పడమటి కనుమలు, నీలగిరి పర్వత శ్రేణులు, అగస్త్యకొండ.

తోక (పురి)లేని ఈ నెమలిని నీకు దొరికిన ఈకలతో అలంకరించండి.



సాంఘిక విజ్ఞానం

## మూల్యాంకనం



I. ఈ కింది ఖాళీల్ని పూరించండి.

1. తాబేళ్ళను సంరక్షించే శరణాలయం _____________.

2. పలురకాల ఉడుతల్ని సంరక్షించే శరణాలయం_____________.

3. మహానగరంలో అమరిఉన్న శరణాలయం_____________.

4. సముద్రగర్భ ప్రాణుల్ని సంరక్షించే శరణాలయం_____________.

5. వలసవచ్చే పక్షులు ఎక్కువగా విడిది చేసే శరణాలయం_____________.

II. ప్రశ్నలకు జవాబులివ్వండి.


1. శరణాలయం అంటే ఏమిటి?

2. కోడియక్కరై శరణాలయంలో కనబడే తాబేళ్ళ రకాలను రాయండి.


3. మన్నార్ సింధుశాఖ ప్రాంతంలో కనబడే ప్రాణులను పేర్కొనండి.

III. కృత్యం

కింద ఇచ్చిన తమిళనాడు రాజకీయ పటాన్ని నకలు తీసి

అ. పక్షుల శరణాలయాలు ఉండే జిల్లాలకు 

ఆ. జంతువుల శరణాలయాలు ఉండే జిల్లాలకు

 ఈ చిత్రాలు గీయండి.

